بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 18 July 2025 (Telugu)

# మక్కా విజయ యుద్ధం నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన వార్షిక మహాసభలు యునైటెడ్ కింగ్డమ్ విజయం కొరు దుఆలకు పిలుపు

**హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 18.07.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్ఫోర్డ్, (సర్రే) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشۡهَدُ أَنۡ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ۔ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ ○ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ ○ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ ○ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ○ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠించిన అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహు ల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. నేడు కూడ మక్కా విజయ సంఘటనల గురించి మరిన్ని వివరాలను ప్రస్తావింతును. వారు సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ఎన్ని రోజులు విడిది చేశారనే విషయంలో విభేదం గలదు. బుఖారిలో ఉన్న కథనం ప్రకారం వారు సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో పంతొమ్మిది (19) రోజులు విడిది చేశారు. వారు స.అ.స. రెండు రకాతులు నమాజ్ చదివేవారు. ఖసర్ చేసేవారు అనగా నమాజ్ తగ్గించి చదివేవారు. కొన్ని కథనాలలో 17,18 లేదా 15 రోజుల ప్రస్తావన లభిస్తుంది.

కొందరు పాశ్చాత్య వ్యాఖ్యాతలు కూడ మక్కా విజయం గురించి తమ పుస్తకాలలో ప్రస్తావించారు. ఉదా॥ విలియమ్ మియూర్ (Sir William Muir) ఒక ప్రఖ్యాత పశ్చిమ వ్యాఖ్యాత గడిచెను. ఇతను స్కాట్‌ల్యాండ్ దేశస్తుడు. ఇతడు మక్కా విజయాన్ని ప్రస్తావిస్తు తన పుస్తకం లైఫ్ ఆఫ్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) లో ఇట్లు వ్రాసెను. మాజీ తప్పులన్నింటిని ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) క్షమించిరి, వారి చిన్న, పెద్ద తప్పులన్నిటిని క్షమించుట వాస్తవానికి తమ మేలు కొరకే. కాని ఇందుకు ఒక పెద్ద, విశాల మనసు అవసరముంటుంది.

ఇదే విధంగా విలియమ్ మోంట్‌గోమెరి (Sir William Montgomery) ఇతడొక స్కాటిష్ పాశ్చాత్య వ్యాఖ్యాతగా గడిచెను. ఇతడు ఇస్లాం, పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకంగా చాలా కఠిన పదాలను ఉపయోగించెను. ఇతడిట్లు వ్యాఖ్యానించెను. మక్కా నాయకులను ఇస్లాం స్వీకరించాలని బలవంతం చేయబడలేదు. ఈ నాయకులతో పాటు అనేక మంది అవిశ్వాసంలోనే కొనసాగారు. అన్నింటిని మించి వారు (అనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం) తమ నాయకత్వంలో ఐక్యతను స్థాపించారు. తమతో న్యాయంగా వ్యవహరించబడుననే భావం దాదాపు ప్రజలందరిలో కలిపించారు. ఈ విషయం వలన ఇస్లామీ సమాజంలో ఐక్యత, శాంతి, ఉత్సాహ మనోభావాలు ఉప్పొంగెను.

ఇలాగే అమెరికాకు సంబంధించిన మరో పాశ్చాత్య వ్యాఖ్యాత ఆర్థర్ గిల్‌మేన్ (Arthur Gilman) ఇట్లు వ్రాసెను. మక్కా విజయ సందర్భంన మక్కా ప్రజల మాజీ హింసల జ్ఞాపకం వారిని ప్రతీకారం కొరకు ప్రేరేపించే అవకాశముండెను. అయినను ప్రతి రక్తపాతం నుండి దూరముండాలని వారు (స.అ.స.)

తమ సైన్యాన్ని ఆదేశించిరి. వినయం, అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలను సాధ్యమైనంత వరకు వ్యక్తపరిచారు. ఇంకా ఇట్లు వ్రాసెను. వివిధ సందర్భాలలో ఘోరమైన క్రూర వ్యవహారాన్ని ప్రదర్శించిన పది, పన్నెండు మందిని శిక్షించాలని ఆదేశించబడెను. వారిలో నలుగురికి మరణ శిక్ష విధించబడెను. కాని ఈ వ్యవహారాన్ని ఇతర విజేతల వ్యవహారంతో పోల్చినప్పుడు దీనిని చాలా ఎక్కువ మానవత్వంతో కూడినదని నిర్ణయించవలెను. ఇట్లు వ్రాసెను. క్రైస్తవులు జరూసలేంను వశపరచుకున్నప్పుడు అనగా 1099వ సం॥లో డెబ్భై వేల మంది ముస్లిం పురుషులు, స్త్రీలను, నిస్సహాయ పిల్లలను హత్య చేశారు. కావున క్రైస్తవుల హింసలతో పోల్చవచ్చును లేదా శిలువ నీడన జరిగిన యుద్ధాలలో ఆంగ్ల సైన్య కఠినత్వంతో పోల్చవచ్చును. వారు చారిత్రాత్మక 1874వ సం॥లో యుద్ధం జరుగుతున్నప్పుడు ఆఫ్రీకాలోని గోల్డ్ కోస్ట్ (ఘానా) అను ఒక రాజధానిని దహనం చేసిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం విజయం రాజకీయ విజయం కాకుండా ధార్మిక విజయమనే చెప్పాలి. వారు స.అ.స. ప్రతి రకమైన స్వంత గౌరవ విజయాలను రద్దు చేశారు. రాజుల అధికారపు పద్ధతులన్నింటి నుండి వారు దూరమున్నారు. మక్కాలోని అహంకార నాయకులందరు వారి సమక్షంలో ప్రవేశపెట్టబడినప్పుడు వారు స.అ.స. ఇట్లడిగిరి. నాతో మీరు అశిస్తున్నదేమిటి? వారిట్లు వేడుకొనిరి. ఓ మా ఉదార సోదరుడా! దయను ఆశిస్తున్నాం. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అటులనే జరుగును. వెళ్ళండి! తామందరు స్వతంత్రులు!

అమెరికా వాస్తవ్యురాలైన మరొక పాశ్చాత్య మహిళ రూథ్ క్రాన్సటన్ (Ruth Cranston) ఇట్లు వ్రాశారు. పది సం॥ల క్రితం రాళ్ళతో కొట్టి కొట్టి నగరం నుండి బహిష్కరించబడిన, అవహేళనకు గురైన వ్యక్తి 630వ సం॥ ఆరంభంలో ఒక రోజు, ఇప్పుడు తన పది వేల అనుభవజ్ఞులైన సైనికులతో నగరంలో ప్రవేశించెను. ఎవ్వరని హత్య చేయకూడదని, నగరవాసులతో సానుభూతితో వ్యవహరించాలని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించి ఉండిరి.

ఇంకా కారెన్ ఆర్మ్ స్ట్రాంగ్ (Karen Armstrong) ఒక మంచి పాశ్చాత్యురాలు. సాధారణంగా ఆమెంతో న్యాయబద్ధంగా వ్రాస్తుంటారు. ఆమె తమ పుస్తకంలో ఇట్లు వ్రాశారు. రక్తపాతంతో కూడిన ప్రతీకారం తీసుకొను కోరిక వారికి (సల్లల్లాహు అలైహి వసల్లం)కు ఏమాత్రం లేకుండెను. ఇస్లాం స్వీకరించాలని ఎవ్వరిని బలవంతం పెట్టలేదు. ఒక్కరు కూడ నిర్బంధానికి గురైనట్లు తెలువలేదు. ఖురైష్‌లను హింసలకు, దౌర్జన్యాలకు గురి చేయాలనే ఉద్ధేశంతో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మక్కాకు రాలేదు. ఖురైష్‌లను ఓటిమికి గురి చేసిన ధర్మాన్ని అంతం చేయాలని వచ్చారని రుజువయ్యెను. మక్కాను జయించడంతో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తమ ప్రవక్తుత్వ దావాను సత్యమని నిరూపించుకొనిరి. ఈ విజయం ఎలాంటి రక్తపాతం లేకుండానే లభించినది. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) శాంతియుత ప్రణాళిక సఫలమయ్యెను. కొన్ని సంవత్సరాలలోనే విగ్రహారాధన అంతమైపోయెను. ఇక్రమ, సుహైల్ లాంటి తీవ్ర వ్యతిరేకులు విధేయులైన, ఉత్సాహభరిత ముస్లింలుగా మారినారు.

మక్కా విజయ వివరాలలో అబ్దుల్లాహ్ బిన్ అబీ సరహ్ ఇస్లాం స్వీకరించిన ప్రస్తావన కూడ లభిస్తుంది. ఈ వ్యక్తి ఇంతకు ముందు ముస్లిముగా ఉండెను, దైవవాణి (పవిత్ర ఖుర్ఆన్ ) లేఖకునిగా ఉండెను. కాని ఇతను మోసపోయి ఇస్లాంను వీడెను. మక్కా విజయ సందర్భంన మరణ శిక్ష ఆదేశించబడిన

వారిలో అబ్దుల్లాహ్ బిన్ అబీ సరహ్ పేరు కూడ ఉండెను. కాని ఇతనికి హజ్రత్ ఉస్మాన్ (రజి) ఆశ్రయమిచ్చిరి. ఇతడు వారి (రజి) ఇంట్లో ఎక్కడో దాక్కొని ఉండెను. ఒక రోజు వారు సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ స్వీకరిస్తున్నప్పుడు అతణ్ణి కూడ హజ్రత్ ఉస్మాన్ (రజి) తీసుకొని వచ్చిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొంచెం సమయం వరకు ఆగిన తర్వాత అతని బైఅత్ కూడ స్వీకరించిరి. వీరు (రజి) తర్వాత ఈజిప్టుకు గవర్నర్‌గా ఉండిరి, ఆఫ్రికాలోని ఒక ప్రాంతానికి విజేతగా నిలిచిరి. ఉస్మాన్ (రజి)కు స్థన్య సోదరుడవుతారు. కాని వారు (రజి) అమరులైన తర్వాత అల్లర్ల నుండి దూరముండిరి. కథనాల ప్రకారం తన చివరి పని నమాజ్ కావాలని వారు (రజి) దుఆ చేసిరి. ఫలితంగా ఒక రోజు ఫజ్ర్ నమాజ్‌లో సలాం పలుకుతుండగానే వీరు (రజి) మృతి చెందారు.

తనకు తప్పకుండా శిక్ష పడుతుందని ఇక్రమ బిన్ అబూజహల్‌కు కూడ నమ్మకముండెను. కావున అతడు కూడ సముద్ర మార్గాన యెమెన్‌కు వెళ్ళాలని నిర్ణయించుకొనెను. అతని భార్య ఉమ్మె హకీమ్ ఇస్లాం స్వీకరించెను. ఆమె మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరై ఇట్లు వేడుకొనెను. మీరు ఇక్రమను హత్య చేయిస్తారని అతను భయపడుతున్నాడు, మీరు అతనికి శాంతి ప్రసాదించండి. అతనికి శాంతి ఇవ్వబడెనని వారు స.అ.స. బదులిచ్చిరి. కావున ఇక్రమ భార్య అతని వద్దకు చేరుకొని అతనికిట్లు చెప్పెను. ప్రజలందరిలో అందరి కంటే ఎక్కువ కలిపే వ్యక్తి, ప్రజలందరిలో అత్యంత పుణ్యాత్ముడు, ప్రజలందరిలో ఎక్కువ శ్రేయోభిలాషుని తరపున నేను నీ వద్దకు వచ్చాను. నువ్వు నీ ప్రాణాన్ని ప్రమాదంలో పడవేయకు, ఎందుకనగా నేను నీ కొరకు శాంతిని పొందినాను. ఫలితంగా ఇక్రమ తిరిగి వచ్చి, ఇస్లాం స్వీకరించెను.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె హజ్రత్ జైనబ్ (రజి) మృతికి కారకుడైన వ్యక్తికి కూడ మరణ శిక్ష విధించబడెను. హజ్రత్ జైనబ్ (రజి) ఒంటె ముకుతాడును ఈ వ్యక్తి కోసివేసెను. తద్వారా ఆమె (రజి) ఒంటె మీది నుండి పడిపోయిరి. దాని వలన వారి గర్భం పడిపోయెను. కొంత కాలం తర్వాత ఆమె అమరులైనారు. ఈ వ్యక్తి ఇరాన్‌కు పారిపోయెను. కాని తర్వాత వారి స.అ.స. వద్దకు హాజరై క్షమాపణ కోరెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వ్యక్తిని కూడ క్షమించిరి.

ఇలాగే కాబ్ బిన్ జుహైర్ ఇస్లాం స్వీకరించిన సంఘటన లభిస్తుంది. ఈ వ్యక్తి కూడ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తీవ్ర వ్యతిరేకిగా ఉండెను. ఇతడు కవి అయినందున తన కవిత్వంలో ఇస్లాంతో పాటు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకంగా దుష్టత్వాన్ని ప్రదర్శించేవాడు. ఇతడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరై, తనను పరిచయం చేసుకోక ముందే కాబ్ బిన్ జుహైర్ కొరకు క్షమాపణ యాచించెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం అతణ్ణి క్షమించిన తర్వాత నేనే కాబ్‌నని చెప్పెను. వారి స.అ.స. సేవలో కాబ్ తన అద్భుత ప్రశంసా కవిత్వాన్ని ప్రవేశ పెట్టెను. అనంతరం అతనికి వారు స.అ.స. తన చద్దరు ప్రసాదించిరి. అందుకే ఈ ప్రశంసా కవిత్వాన్ని 'బుర్ద' (చద్దరు) అని అంటారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. చరిత్రలో ఇమామ్ బూసైరీ ప్రశంసా కవిత్వం కూడ 'బుర్ద' అనబడు తుంది. వారు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గొప్పతనాన్ని స్తుతిస్తు ఈ ప్రశంసా కవిత్వాన్ని రచించినప్పుడు స్వప్నంలో మహా ప్రవక్త స.అ.స. తమ పవిత్ర చద్దరు కప్పిరి. నిద్ర లేచినప్పుడు అది

వారి భుజం మీద ఉండెను. బూసైరీ విగలాంగులని అంటారు. ఈ చద్దరు శుభం వలన వారికి ఆరోగ్యం కలిగెను. ఈ కథ చెప్పబడుతుంది. ఇటువంటి కథలు కూడ చెప్పబడతాయి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మరికొందరు తీవ్ర వ్యతరేకులు ఇస్లాం స్వీకరించిరో, వారికి ఎలా క్షమాపణ లభించిందోననే ప్రస్తావన కూడ గలదు. దానిని కూడ ముమ్ముందు ప్రస్తావింతును.

ముగింపులో హుజూరె అన్వర్ ఇట్లనిరి. రాబోవు శుక్రవారం నుండి అహ్మదియ్యా జమాఅత్ బ్రిటన్ వార్షిక మహాసభలు ప్రారంభం కాబోతున్నవి. ఇన్‌షాఅల్లాహ్. అల్లాహ్ తఆలా తన అనుగ్రహంతో ఈ మహాసభలను విజయవంతం చేయాలని, తన శుభాలతో అనుగ్రహించాలని దుఆ చేయండి. ప్రతి దుష్టుని, నష్టం కలిగించే, నష్టం కలిగించు ఉద్దేశమున్న వ్యక్తి దుష్టత్వం నుండి అల్లాహ్ తఆలా రక్షించుగాక! దేశం లోపల నుండి, విదేశాల నుండి వస్తున్న అతిథులను అల్లాహ్ తఆలా క్షేమంగా చేర్పించుగాక! ఇక్కడ కూడ క్షేమంగా ఉంచుగాక! ఆమీన్. మహాసభల కొరకు వస్తున్న ప్రజల స్వంత అతిథులు లేదా జమాఅత్ ఏర్పాట్లకనుగుణంగా వస్తున్న అతిథులకు ఆతిథ్య విభాగం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయబడును. ఈ అతిథుల పట్ల ఆతిథ్య హక్కు చెల్లించుటకు అల్లాహ్ తఆలా ప్రతి సేవకున్ని అనుగ్రహించుగాక!ఆమీన్.

సేవకులు ఎంతో ఉత్సాహం, ఆసక్తితో తమను తాము సేవలకు సమర్పిస్తారు. ఆయా సేవల కుందరిని అల్లాహ్ తఆలా సేవ చేయుటకు అనుగ్రహించుగాక! వీరు గౌరవ, మర్యాదలతో పాటు మృదుత్వం, చిరునవ్వుతో అతిథులకు సేవలందింతురు గాక!

పనులు ఎక్కువ లేదా నిద్ర పూర్తి కానందున కొందరు సేవకులు ఆనంద స్వభావాన్ని కోల్పోతారు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అతిథులకు సేవలందించుటకు అల్లాహ్ తఆలా మనకు అవకాశం ప్రసాదించినందున మేము ప్రతి త్యాగం కొరకు తమను తాము సిద్ధంగా ఉంచుకుంటామని, ఎట్టి పరిస్థితిలోనైనా మా ముఖాల నుండి చిరునవ్వును దూరం కానివ్వమని భావిస్తు ఈ రోజులను గడపవలెను.

సేవకులు అధికారులైనను లేదా సహాయకులైనను, బలికలు లేదా బాలురులైనను, పురుషులైనను లేదా స్త్రీలైనను ఏ విభాగానికి చెందిన వారైనను ఎల్లప్పుడు తమ ముఖంలో చిరునవ్వును ప్రదర్శిస్తు సేవలందించవలెను. ఇందుకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! ఆమీన్. కాని ఎవ్వరికి ఎలాంటి నష్టం కలిగించు సాహసం కలగకుండా అనుక్షణం ప్రతి ఒక్కరిపై గట్టి నిఘా పెట్టవలెను. ఉత్తమ రీతిలో సేవలందించుటకు అల్లాహ్ తఆలా సేవకులందరిని అనుగ్రహించుగాక! వీరు అల్లాహ్ తఆలా అనుగ్రహాలను పొందువారగుదురు గాక! ఆమీన్.

---

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ـ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ـ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ـ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ـ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ـ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ـ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ـ